

గ్రాండ్ క్రిస్మస్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ సీఎన్ రెడ్డి

ఎస్పీఆర్‌హిల్స్ గ్రౌండ్‌లో 11న గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు

యూసు్‌ఫగూడ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): రహ్మత్‌నగర్ డివిజన్‌లోని ఎస్పీఆర్ హిల్స్ గ్రౌండ్‌లో డిసెంబరు 11న గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని కార్పొరేటర్ సీఎన్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు శనివారం గ్రాండ్ క్రిస్మస్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. జూబ్లీహిల్స్ నియోజవర్గంలోని క్రిస్టియన్లు ఈ వేడుకలకు హాజరు కావాలని సూచించారు. ఈ వేడుకల్లో బెల్లంపల్లి కల్వరీ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు పాస్టర్ ప్రవీణ్, షారోన్ దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు.

వాటర్‌బోర్డు డైరెక్టర్ రవికుమార్ ఉద్యోగ విరమణ

హైదరాబాద్ సిటీ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): వాటర్‌బోర్డు టెక్నికల్ డైరెక్టర్ పీ.రవికుమార్ ఉద్యోగ విరమణ పొందారు. ఖైరతాబాద్‌లోని వాటర్‌బోర్డు ప్రధాన కార్యాలయంలో శనివారం రవికుమార్‌కు వీడ్కోలు కార్యక్రమంలో ఆయన్ను ఎండీ అశోక్ రెడ్డి, ఈడీ మయాంక్ మిట్టల్ సన్మానించారు. ఈ సందర్భంగా ఎండీ అశోక్ రెడ్డి మాట్లాడుతూ.. రవికుమార్ నాలుగున్నరేళ్లుగా టెక్నికల్, ప్రాజెక్టు విభాగాలకు డైరెక్టర్‌గా పనిచేశారన్నారు. నిబద్ధత, అంకితభావంతో ఆయన విపత్కర పరిస్థితులను సైతం అవలీలగా ఎదుర్కొన్నారని కొనియాడారు. అనంతరం జలమండలి ఇంజనీర్స్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో రవికుమార్‌ను సన్మానించారు. కాగా, రవికుమార్ వాటర్‌బోర్డులో డీజీఎం, జీఎం, సీజీఎం, డైరెక్టర్‌గా విధులు నిర్వర్తించి హడ్కో రిజర్వాయర్లు, మంజీరా, సింగూరు, కృష్ణా, గోదావరి తాగునీటి పథకాల నిర్మాణంలో భాగస్వామ్యమయ్యారు. కార్యక్రమంలో డైరెక్టర్లు వీఎల్ ప్రవీణ్ కుమార్, సుదర్శన్, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.



ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులతో నగర సీపీ సీవీ ఆనంద్

ఉద్యోగ విరమణ చేసిన పోలీసులకు ఘన వీడ్కోలు

హైదరాబాద్ సిటీ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): రిటైర్డ్ పోలీసు ఉద్యోగులు విధి నిర్వహణలో గడించిన అనుభవం వృథా కాకుండా సమాజ హితానికి తోడ్పడాలని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ అన్నారు. కమిషనరేట్ పరిధిలో శనివారం పదవీ విరమణ పొందిన 12 మంది అధికారులను కమాండ్ కంట్రోల్‌రూమ్‌లో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. సైబరాబాద్ కమిషనరేట్‌లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఉద్యోగ విరమణ పొందిన ముగ్గురు అధికారులను సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి ఘనంగా సత్కరించి, వీడ్కోలు పలికారు. కుటుంబ సభ్యులతో రిటైర్డ్ జీవితం ఆనందంగా గడపాలన్నారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో పదవీ విరమణ పొందిన ఐదుగురు పోలీసు సిబ్బందిని క్రైం డీసీపీ అరవింద్‌బాబు సత్కరించి వీడ్కోలు పలికారు.

నేడు పరేడ్ గ్రౌండ్స్ పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు

హైదరాబాద్ సిటీ, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): మాలల సింహగర్జన సభ సందర్భంగా ఆదివారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు, మళ్లింపులు ఉంటాయని సిటీ ట్రాఫిక్ అడిషనల్ సీపీ విశ్వప్రసాద్ పేర్కొన్నారు. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి రాత్రి 8 వరకు పలు రహదారుల్లో దారి మళ్లింపులు ఉంటాయన్నారు.

ట్రాఫిక్ మళ్లింపులు ఉండే ప్రాంతాలు


పంజాగుట్ట-గ్రీన్‌ల్యాండ్స్ నుంచి బేగంపేట, సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్ వైపు వెళ్లే దారిలో ట్రాఫిక్ రద్దీ ఉండే అవకాశం ఉంటుంది. అలాగే టివోలీ ఎక్స్‌రోడ్ నుంచి ప్లాజా ఎక్స్‌రోడ్డు వరకు రోడ్డును క్లోజ్ చేస్తారు. చిలకలగూడ ఎక్స్‌రోడ్డు, ఆలుగడ్డ బావి ఎక్స్‌రోడ్డు, సంగీత్ ఎక్స్‌రోడ్డు, వైఎంసీఏ ఎక్స్‌రోడ్డు, ప్యాట్నీ ఎక్స్‌రోడ్డు,ఎస్‌బీహెచ్ ఎక్స్‌రోడ్డు, ప్లాజా, సీటీవో జంక్షన్, బ్రూక్ బాండ్ జంక్షన్, టివోలి జంక్షన్, స్వీకార్ ఉపాకార్ జంక్షన్, సికింద్రాబాద్ క్లబ్, త్రిముల్ ఘెరీ ఎక్స్‌రోడ్డు, తాడ్‌బండ్ ఎక్స్‌రోడ్డు, సెంటర్ పాయింట్, డైమండ్ పాయింట్, బోయిన్‌పల్లి ఎక్స్‌రోడ్డు, రసూల్‌పురా బేగంపేట, ప్యారడైజ్ ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని అడిషనల్ సీపీ తెలిపారు.

జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

హైదరాబాద్ సిటీ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): డిసెంబర్ 14న నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సిటీ సివిల్ కోర్టు చీఫ్ జడ్జి, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్‌పర్సన్ రేణుక యార అన్నారు. శనివారం సిటీ సివిల్‌కోర్టులోని తన చాంబర్‌లో ఆమె మాట్లాడారు. జాతీయ లోక్‌అదాలత్‌లో యాక్సిడెంట్, సివిల్, ఇతర కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. రాజీమార్గం ద్వారా తమ కేసులను కక్షిదారులు పరిష్కారం చేసుకోవాలని జడ్జి సూచించారు.

‘హెచ్ఐవీ మహమ్మారి’తో జాగ్రత్త

- వ్యాధి పట్ల ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమంటున్న నిపుణులు
- అవేర్‌నెస్ కార్యక్రమాలు నిర్వహిస్తున్న స్వచ్ఛంద సంస్థలు
- నేడు ప్రపంచ హెచ్ఐవీ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం



ఎర్రగడ్డ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): హెచ్ఐవీ వ్యాధిపై ప్రజలకు అవగాన కల్పించేందుకు ప్రతి సంవత్సరం డిసెంబరు 1న ప్రపంచ వ్యాప్తంగా హెచ్ఐవీ డే నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా నేడు ప్రపంచ వ్యాప్తంగా అనేక సంస్థలు వ్యాధి పట్ల అవగాహన పెంపొందించేందుకు వివిధ రకాల కార్యకలాపాలను నిర్వహిస్తాయి. హెచ్ఐవీ (హ్యూమన్ ఇమ్యునో డెఫిషియన్సీ వైరస్) అనేది ఒక వ్యాధి కాదని.. ఇది మనిషిలో రోగనిరోధక శక్తిని తగ్గించే ఒక వైరస్ అని నిపుణులు చెబుతున్నారు. హెచ్ఐవీ అనే వైరస్ వ్యక్తి శరీరంలోకి ప్రవేశించిన అనంతరం అనునిత్యం తనలోని రోగనిరోధక శక్తిని తగ్గిస్తుంది. ఇతర వ్యాధులు సోకితే వాటిని తగ్గకుండా ఈ వైరస్ అడ్డుపడుతుంది. హెచ్ఐవీ సోకిన వ్యక్తి ఇతర వ్యాధులు దరిచేరకుండా జాగ్రత్త పడుతూ ఏఆర్‌టీ మందులను సక్రమంగా వాడితే ఎక్కువ కాలం జీవించవచ్చని వైద్యులు సూచిస్తున్నారు.

ప్రపంచ వ్యాప్తంగా తగ్గుతున్న కేసులు

ప్రపంచ వ్యాప్తంగా హెచ్ఐవీ మహమ్మారిని అదుపులోకి తీసుకురావడానికి అనేక రకాలుగా కృషి జరుగుతోంది. ప్రపంచ దేశాలు తీసుకుంటున్న చర్యలతో ప్రతి సంవత్సరం కేసులు తగ్గుతూ వస్తున్నాయి. 2010లో ప్రపంచ వ్యాప్తంగా 21 లక్షల కొత్త కేసులు నమోదయ్యాయి. అది 2023 సంవత్సరం నాటికి 13 లక్షలకు తగ్గిపోయింది. అయితే రాష్ట్రంలో మాత్రం గత మూడేళ్ల క్రితంతో పోలిస్తే కేసుల సంఖ్య స్వల్పంగా పెరిగినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. హెచ్ఐవీ సోకిన వ్యక్తి ఇతర వ్యాధులు సోకకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు ఏఆర్‌టీ మందులు సక్రమంగా వాడాలని.. లేనిపక్షంలో మరణాలు ఎక్కువగా సంభవిస్తాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరిస్తోంది.

ఎర్రగడ్డ చెస్ట్ ఆస్పత్రిలో మందుల పంపిణీ

ఎర్రగడ్డలోని చెస్ట్ ఆస్పత్రిలో హెచ్ఐవీ రోగులకు ఏఆర్‌టీ సెంటర్ ద్వారా నిత్యం మందులను పంపిణీ చేస్తున్నారు. 2007 నుంచి ఇక్కడ హెచ్ఐవీ రోగులకు మందులను అందజేస్తున్నారు. ఇప్పటి వరకు ఆస్పత్రిలో 7 వేల పైచిలుకు కేసులు నమోదయ్యాయి. ప్రతిరోజూ 280 నుంచి 300 మంది ఆస్పత్రికి వచ్చి క్రమం తప్పకుండా మందులు తీసుకెళ్తున్నారు. మరోవైపు ప్రతినెలా 60 నుంచి 70 కొత్త కేసులు నమోదవుతుంటాయి. ఎర్రగడ్డ ఏఆర్‌టీ సెంటర్‌కురాష్ట్రం నుంచే కాకుండా ఆంధ్రప్రదేశ్, ఒడిశా, మహారాష్ట్ర నుంచి సైతం రోగులు వస్తుంటారు.

నిర్మూలన కంటే నివారణ ఉత్తమం

హెచ్ఐవీ వ్యాధిని నిర్మూలించడం సాధ్యమయ్యే విషయం కాదు. కానీ నివారించడం మాత్రం మన చేతుల్లోనే ఉంటుంది. అందుకు వైద్యులు పలు సూచనలు చేస్తున్నారు.

- సురక్షితమైన సంభోగం అవసరం
- ఒకే లైంగిక భాగస్వామిని కలిగి ఉండాలి
- సూదులు పంచుకోవడం వంటి వాటికి దూరంగా ఉండాలి
- హెచ్ఐవీ నిర్ధారణ అయితే వైద్యులను సంప్రదించి క్రమం తప్పకుండా మందులను వాడాలి

రోగులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం



మందుల కోసం ఏఆర్‌టీ సెంటర్‌కు వచ్చే హెచ్ఐవీ రోగుల పట్ల వివక్ష చూపకుండా వ్యవహరిస్తున్నాం. గతంలో హెచ్ఐవీ రోగులు సైతం సాధారణ ఓపీకి వెళ్లి రిజిస్ట్రేషన్ చేయించుకునేవారు. అయితే అక్కడ ఉండే టీబీ, ఊపిరితిత్తులకు సంబంధించిన రోగుల నుంచి వ్యాధులు వీరికి సోకకుండా నేరుగా ఏఆర్టీ సెంటర్‌లోనే రిజిస్ట్రేషన్‌కు చర్యలు తీసుకున్నాం. షుగర్, బీపీ ఇతరత్రా వ్యాధులు ఉన్న హెచ్ఐవీ రోగులకు ఆయా వ్యాధులకు సంబంధించిన మందులను సైతం అందజేస్తున్నాం. క్రమం తప్పకుండా ఏఆర్‌టీ మందులను తీసుకునేవారికి రెండు నెలలకు ఒకేసారి మందులు అందించే సౌకర్యాన్ని కల్పిస్తున్నాం.

\- డాక్టర్ కె.వినోద్‌కుమార్, ఏఆర్‌టీ సెంటర్ సీనియర్ మెడికల్ ఆఫీసర్



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డాక్టర్ గోపీచంద్ మన్నం తదితరులు

నూతన శస్త్రచికిత్స విధానాలపై అవగాహన అవసరం

- స్టార్ ఆస్పత్రి ఎండీ డాక్టర్ గోపీచంద్

హైదరాబాద్ సిటీ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయంగా శస్త్రచికిత్స విధానాలలో వస్తున్న మార్పులపై ప్రజలకు అవగాహన అవసరమని స్టార్ ఆస్పత్రి ఎండీ డాక్టర్ గోపీచంద్ మన్నం పేర్కొన్నారు. ఆధునిక సాంకేతికత గురించి చర్చించడానికి ఏర్పాటు చేసిన స్టార్ కార్డియాక్ 2024 సదస్సును స్టార్ ఆస్పత్రిలో రెండు రోజుల పాటు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హృద్రోగ సమస్యలకు శస్త్రచికిత్సలను రోబోటిక్ కార్డియాక్ సర్జరీ విధానాల్లో శిక్షణ పొందేందుకు ఈ వర్క్‌షాప్ ఉపయోగపడుతుందన్నారు. ఈ సదస్సుకు టర్కీ, కెనడా, అమెరికా నుంచి వైద్య నిపుణులు హాజరయ్యారని తెలిపారు. ఎల్వీప్రసాద్ ఐ ఆస్పత్రి స్థాపకుడు డాక్టర్ గుళ్లపల్లి ఎన్.రావు మాట్లాడుతూ.. వైద్యులందరూ తప్పనిసరిగా మూడు హెచ్‌లను గుర్తుంచుకోవాలన్నారు. వైద్యులు తమ తల(హెడ్), చేతులు (హ్యాండ్స్), మనసును(హర్ట్) జాగ్రత్తగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సెమ్ అల్హన్, స్టార్ ఆస్పత్రి సీఈవో డాక్టర్ రాహుల్ మెడక్కర్ తదితరులు పాల్గొన్నారు.

అణగదొక్కే దుర్మార్గులకు తలవంచం

- వనభోజనాల కార్యక్రమంలో కమ్మ నేతలు



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ప్రసూన.. చిత్రంలో కార్పొరేటర్ సరళ, పద్మ

బేగంపేట, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): కష్టాన్ని నమ్ముకుని అభివృద్ధి పథంలో నడుస్తూ తమతో పాటు మరికొందరికి జీవనోపాదిని చూపించే గొప్ప మనస్తత్వం కమ్మవారి సొంతమని మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూన, అమీర్‌పేట కార్పొరేటర్ కెతినేని సరళ, బీజేపీ నాయకురాలు పద్మ వీరపనేని అన్నారు. ఎక్కడ నీరు ఉందో, ఎక్కడ భూమి ఉందో అక్కడ వాలిపోయి తమ శ్రమతో ఆ ప్రాంతాన్ని సారవంతం చేస్తూ అందరిలో చైతన్యం నింపిన ఘనత కమ్మవారిదన్నారు. శనివారం ఎస్ఆర్‌నగర్ కమ్మ సేవా సమితి ప్రతినిధులు సూరినేని మోహన్ నాయడు, యలమంచి రాజారావు, మొక్కపాటి రాఘవ, మురళి, అనిల్ ఆధ్వర్యంలో మోడల్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో కమ్మవారి కార్తీ వనభోజనాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు మాట్లాడుతూ.. కమ్మ కులంలో మహిళలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తారని, ఆస్తిలోనూ సమాన వాటా ఇస్తారన్నారు. ఆడపిల్లలను ఎంతో అపురూపంగా చూసుకునేవారు కమ్మవారన్నారు. మాజీ సీఎం ఎన్టీఆర్ ఆడపిల్లలకు సమాన ఆస్తి హక్కు కల్పించి ఆడవారిపై ఉన్న గౌరవాన్ని చాటారన్నారు. కమ్మవారు ఐక్యంగా ఉంటూ ఎలాంటి పరిస్థితుల్లోనైనా తమను అణగదొక్కే దుర్మార్గులకు తలవంచకుండా సత్తా చాటుతున్నామని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో నాదెండ్ల బ్రహ్మం, నువ్వుల వినోద్, రాజేంద్ర పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నృత్యకళా ప్రదర్శనలు



వేడుకలను ప్రారంభిస్తున్న అతిథులు

మోతీనగర్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): మాదాపూర్‌లోని శిల్పకళా వేదికలో శనివారం ఆరు రకాల నృత్య కళా వేడుకలతో నాట్య తోరణం కార్యక్రమం ఘనంగా జరిగింది. అమ్రిత కల్చరల్ ట్రస్టు ఆధ్వర్యంలో భరతనాట్యం, కూచిపూడి, మోహినీ అట్టం, కథక్, ఒడిస్సీ, ఆంధ్ర నాట్యం వంటి నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలకు దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజారామయ్యర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఒకే వేదికపై ఆరు రకాల ప్రముఖ నృత్య ప్రదర్శనలను తిలకించడం గొప్ప అనుభూతి అన్నారు. పద్మశ్రీ పద్మజారెడ్డి, పద్మశ్రీ ఉమామహేశ్వరి, మాజీ ఐఏఎస్ అధికారి తోట చంద్రశేఖర్, మాజీ ఆదాయ పన్ను శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ పీవీ రావు, మాజీ ఐఎఫ్ఎస్ అధికారి టీవీ నరసింహారావు, కోటి సూర్యప్రభ, శిల్పారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అంబేడ్కర్ వర్సిటీలో నిరసనలో పాల్గొన్న ప్రొఫెసర్లు, ఉద్యోగులు

అంబేడ్కర్ వర్సిటీలో కొనసాగిన నిరసనలు

హైదరాబాద్ సిటీ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): అంబేడ్కర్ వర్సిటీలో అంతర్జాతీయ భాషా శిక్షణ, పరిశోధన ప్రయోగశాల కేంద్రాలు అవసరమని డా.బి.ఆర్ అంబేడ్కర్ వర్సిటీ ఐక్యకార్యాచరణ సమితి (జేఏసీ) నేతలు అన్నారు. అంబేడ్కర్ విశ్వవిద్యాలయ స్థలాన్ని జవహర్ లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయానికి (జే.ఎన్.ఏ.ఎఫ్.ఏ.యూ) కేటాయించాలనే ప్రభుత్వ ఆలోచనను ఉపసంహరించుకోవాలంటూ శనివారం వర్సిటీ పరిపాలన భవనం ఎదుట భోజన విరామ సమయంలో ఉద్యోగులు, విద్యార్థులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కొనసాగించారు. ఈ సందర్భంగా జేఏసీ నేతలు ప్రొ.పల్లవీ కాబ్డే, కన్వీనర్ ప్రొ.వడ్డాణం శ్రీనివాస్, సెక్రటరీ జనరల్ డా.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. న్యాక్-ఏ గ్రేడ్ సాధించిన విశ్వవిద్యాలయానికి గ్రాంట్స్ కమిషన్-రాష్ట్రీయ ఉచ్చతర్ శిక్షా అభియాన్ నుంచి నిధులు పొందే అవకాశం ఉందన్నారు. అంతర్జాతీయ భాషా శిక్షణ, పరిశోధన ప్రయోగశాల కేంద్రాలకు ప్రత్యేక భవనాలు నిర్మించాల్సిన అవసరముందన్నారు. ఈ కార్యక్రమంలో డా.మక్దూమ్ మొహియుద్దీన్, మాలోత్ బుద్ధ, జేఏసీ నేతలు డా.రబీంద్రనాథ్ సోలమన్, డా.యకేశ్ దైద, డా.ఉదయిని, డా.కిషోర్, డా.రాఘవేంద్ర, డా.అంబేడ్కర్, డా.రజిత, పాండు, షబ్బీర్ పాల్గొన్నారు.

ఉద్యోగ ప్రమోషన్లలో రిజర్వేషన్లు ఉండాలి



సమావేశంలో మాట్లాడుతున్న జాజుల శ్రీనివాస్ గౌడ్

- జాజుల శ్రీనివాస్‌గౌడ్

ఖైరతాబాద్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు అమలు చేస్తేనే బీసీలకు న్యాయం జరుగుతుందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. తెలంగాణ బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం శనివారం ఖైరతాబాద్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్‌లో జరిగింది. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీసీల జనాభా 60 శాతం ఉన్నా ఉద్యోగుల్లో మాత్రం 22 శాతం మందే ఉన్నారని, గెజిటెడ్ ఉద్యోగాల్లో మరీ తక్కువగా ఉన్నారన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల వల్లే బీసీలే ఎక్కువగా నష్టపోతున్నారని, ఈ విషయమై కేంద్రం పునరాలోచించాలని కోరారు. రేవంత్‌రెడ్డి సీఎంగా ఉన్నారంటే అది ఉద్యోగుల పుణ్యమేనని, వారి సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు. క్రిమిలేయర్ విధానం కేవలం బీసీలకే ఎందుకు ప్రవేశపెట్టారని ఆయన ప్రశ్నించారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం యువజన నేత కుల్కచర్ల శ్రీనివాస్, బీసీ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎం.చంద్రశేఖర్, మహిళా ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు డాక్టర్ రమ, రాష్ట్ర నాయకులు కరిపే రవీందర్, పి.అజయ్, రాధారాణి, రమణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



ఉత్పత్తులను పరిశీలిస్తున్న సందర్శకులు

ఆకట్టుకుంటున్న నేషనల్ సిల్క్ ఎక్స్‌పో

బంజారాహిల్స్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): శ్రీనగర్ కాలనీలోని సత్యసాయినిగమాగమంలో జగ్దీశ్వర్ హస్తకళా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నేషనల్ సిల్క్ ఎక్స్‌పో-2024 మహిళలను అమితంగా ఆకట్టుకుంటోంది. ఈ వస్త్ర ప్రదర్శనలో దేశంలోని పలు రాష్ట్రాల చేనేతకారుల ఉత్పత్తులైన సిల్క్, కాటన్, డిజైనరీ చీరలతో పాటు పలు ఫ్యాన్సీ వస్తువులను సుమారు 70 స్టాల్స్‌లో ప్రదర్శిస్తున్నారు. చేనేత కళాకారుల ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు అందించాలనే ఉద్దేశంతో ఈ ప్రదర్శనను ఏర్పాటు చేశామని నిర్వాహకులు జయేష్ తెలిపారు. ఈ వస్త్ర ప్రదర్శన డిసెంబర్ 2 వరకు కొనసాగుతుంది.

విదేశీ మద్యం పట్టివేత

- ఇద్దరి అరెస్ట్

హైదరాబాద్ సిటీ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): విదేశాల నుంచి వచ్చే మద్యాన్ని చెన్నైలో దిగుమతి చేసుకొని, అక్కడి నుంచి హైదరాబాద్‌కు తరలించి అధిక ధరలకు విక్రయిస్తున్న ఇద్దరు నిందితులను ఎక్సైజ్ ఎస్‌టీఎఫ్ పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ. 1.51 లక్షల విలువైన 21 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అమీర్‌పేట్ మెట్రో స్టేషన్ సమీపంలో విదేశీ మద్యం బాటిళ్లతో ఇద్దరు వ్యక్తులు ఉన్నారన్న సమాచారం మేరకు ఎస్‌టీఎఫ్ సీఐ నాగరాజు సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. చెన్నైకి చెందిన శవరగుణ శేఖరన్, ఫయాజ్‌ఖాన్‌లను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద 18 జానీవాకర్, 3 చివాస్ రీగల్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులు గతంలోనూ నగరానికి విదేశీ మద్యాన్ని తెచ్చి విక్రయించినట్లు పోలీసులు గుర్తించారు. అమీర్‌పేట్ ఎక్సైజ్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

లక్ష దీపోత్సవం



కుమ్మరిబస్తీలోని అభయాంజనేయ స్వామి ఆలయంలో నిర్వహించిన లక్ష దీపోత్సవంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పాల్గొని దీపం వెలిగించారు. ఆయనతో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఏ.అరుణ్ కుమార్, స్థానిక నాయకులు గోపాల్ యాదవ్, రాజు, సత్యనారాయణ, మెట్టు శ్రావణ్ కుమార్ ఉన్నారు.

\- పంజాగుట్ట, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి)

సమాజంలో న్యాయవాదుల పాత్ర కీలకం



విద్యార్థులకు పట్టాలు అందజేస్తున్న బాలక్రిష్ణారెడ్డి

బంజారాహిల్స్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): సమాజంలో న్యాయవాదుల పాత్ర కీలకమని తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రొఫెసర్ బాలక్రిష్ణారెడ్డి అన్నారు. బంజారాహిల్స్‌లోని సుల్తాన్ ఉలూం లా కాలేజీలో శనివారం జరిగిన స్నాతకోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గతంలో న్యాయ విద్యపై నిర్లక్ష్యం కారణంగా విదేశాల్లో ఇంజనీరింగ్, ఐటీ రంగంలో, వైద్య రంగంలో మాదిరిగా న్యాయవాద రంగంలో భారతీయులు లేరన్నారు. అయితే ఇప్పుడు లీగల్ ఎడ్యుకేషన్‌పై అవగాహన పెరగడంతో న్యాయవాద వృత్తిలోకి వచ్చేందుకు యువత ఆసక్తి చూపుతున్నారన్నారు.

క్రిస్మస్ వేడుకల బ్రోచర్ ఆవిష్కరణ



క్రిస్మస్ వేడుకల బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మాగంటి

బంజారాహిల్స్, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ క్రిస్టియన్ ఫోరం ఆధ్వర్యంలో డిసెంబరు 14న ఎస్‌పీఆర్‌హిల్స్ గ్రౌండ్స్‌లో గ్రాండ్ క్రిస్టియన్ సెలబ్రేషన్స్ నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన బ్రోచర్, వాల్‌పోస్టర్‌ను శనివారం ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. క్రిస్మస్ వేడుకలు నిర్వహించుకునేందుకు అసోసియేషన్‌లకు కావాల్సిన సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె.విద్యాసాగర్, బిషప్, జోసెఫ్ నాగేశ్వర్, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

‘వింటర్ ఉత్సవ్ మేళా’లో కశ్మీర్ అనుభూతి



సెల్ఫీలు తీసుకుంటూ ఎంజాయ్ చేస్తున్న యువత

ఖైరతాబాద్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): జీవితంలో కశ్మీర్ అందాలను ఒక్కసారైనా చూడాలనుకుంటారు. అయితే అక్కడకు వెళ్లకపోయినా కశ్మీర్‌లోనే ఉన్నామన్న అనుభూతిని కల్పిస్తూ నడుస్తున్న వింటర్ ఉత్సవ్ మేళా సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. పీవీ నర్సింహారావు మార్గ్‌లోని పీపుల్స్ ప్లాజాలో కొనసాగుతున్న ఈ ప్రదర్శనలో మైనస్ 5 డిగ్రీల చలిలో మంచు కురుస్తుండగా కశ్మీర్ వాతావరణాన్ని ఆస్వాదించవచ్చు. అక్కడి జంతువులు, మంచు చరియలు, చెట్లు, పూలు, పండ్ల మొక్కల మధ్యలో ఉన్నామనే అనుభూతితో సందర్శకులు సెల్ఫీలు, ఫొటోలు తీసుకుంటున్నారు. మేళాలో ఏర్పాటు చేసిన 200 స్టాళ్ల ద్వారా దేశంలోని దాదాపు అన్ని రాష్ట్రాలకు చెందిన గృహోపకరణాలు, కాస్మొటిక్స్, స్వెటర్లు, టోపీలు, దుస్తులు, ఇతర వస్తువులతో పాటు ఎన్నో రకాల తినుబండారాలతో కూడిన క్యాంటీన్ సందర్శకులను విశేషంగా ఆకర్షిస్తోంది. పిల్లలతో పాటు పెద్దలూ ఎంజాయ్ చేసేలా ఏర్పాటైన పలు రకాల ఎమ్యూజ్‌మెంట్లలో కుటుంబ సమేతంగా ఆనందంగా గడుపుతున్నారు. ప్రతిరోజూ సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు ఈ నెల 21 వరకు ఇది అందుబాటులో ఉండనుంది.

పెట్టుబడి పేరిట మోసం.. యువకుడి అరెస్ట్

బంజారాహిల్స్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): మహిళా వ్యాపారవేత్త వద్ద డబ్బు తీసుకొని ఆమె సంతకాన్ని ఫోర్జరీ చేసి మోసం చేసిన యువకుడిని జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్టు చేశారు. విశాఖపట్నంకు చెందిన కాంతిదత్ తొనంగి(30) వ్యాపారి. సస్టైయిన్ కార్ట్ పేరిట ఎకో ఫ్రెండ్లీ ఉత్పత్తులను అమ్మకాలు చేసే ప్లాట్‌ఫాంను నిర్వహిస్తున్నట్టు చెప్పుకునేవాడు. ఏడాదిన్నర క్రితం ఆభరణాల సంస్థ ప్రారంభోత్సవంలో మహిళా వ్యాపారి తిప్పల శ్రీజారెడ్డితో పరిచయం ఏర్పడింది. ఆమెకు కాంతిదత్ తన ఆన్‌లైన్ ప్లాట్‌ఫాం గురించి వివరించాడు. జూబ్లీహిల్స్ రోడ్డు నంబరు 38లో తృతీయ జైన్ జువెలర్స్ పేరుతో స్టోర్ ప్రారంభిస్తున్నట్టు చెప్పాడు. శ్రీజారెడ్డి జువెలరీ స్టోర్‌లో రూ.2.5 కోట్లు పెట్టుబడి పెట్టేలా ఒప్పించాడు. ఈ మేరకు నటికి డబ్బు ఇవ్వాలని రూ.1.5 కోట్లు తీసుకున్నాడు. స్టోర్ ఏర్పాటు చేసేందుకు నటి పరిణీతి చోప్రాను పిలిపించి ఆమె కూడా పెట్టుబడి పెట్టినట్టు నమ్మించాడు. అనంతరం కాంతిదత్ శ్రీజారెడ్డి సంతకాలను ఫోర్జరీ చేసి సంస్థ డైరెక్టర్ పదవి నుంచి ఆమె తప్పుకుంటున్నట్టు రిజిస్ట్రార్‌కు లేఖ రాసి ఆమె స్థానంలో తన తల్లి శ్రీదేవిని చేర్చుకున్నాడు. శ్రీజారెడ్డి ఫిర్యాదు మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసుకొని కాంతిదత్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.



ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులతో నగర సీపీ సీవీ ఆనంద్

ఉద్యోగ విరమణ చేసిన పోలీసులకు ఘనంగా వీడ్కోలు

హైదరాబాద్ సిటీ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): రిటైర్డ్ పోలీసు ఉద్యోగులు విధి నిర్వహణలో గడించిన అనుభవం వృథా కాకుండా సమాజ హితానికి తోడ్పడాలని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ అన్నారు. కమిషనరేట్ పరిధిలో శనివారం పదవీ విరమణ పొందిన 12 మంది అధికారులను కమాండ్ కంట్రోల్‌రూమ్‌లో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. సైబరాబాద్ కమిషనరేట్‌లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఉద్యోగ విరమణ పొందిన ముగ్గురు అధికారులను సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి ఘనంగా సత్కరించి, వీడ్కోలు పలికారు. కుటుంబ సభ్యులతో రిటైర్డ్ జీవితం ఆనందంగా గడపాలని కోరుకున్నారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో పదవీ విరమణ పొందిన ఐదుగురు పోలీసు సిబ్బందిని క్రైం డీసీపీ అరవింద్‌బాబు ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు.

జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

హైదరాబాద్ సిటీ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): డిసెంబర్ 14న నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సిటీ సివిల్ కోర్టు చీఫ్ జడ్జి, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్‌పర్సన్ రేణుక యార అన్నారు. శనివారం సిటీ సివిల్‌కోర్టులోని తన చాంబర్‌లో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. జాతీయ లోక్‌అదాలత్‌లో మోటార్ వెహికల్ యాక్సిడెంట్, సివిల్, ఇతర కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. రాజీ మార్గం ద్వారా తమ కేసులను కక్షిదారులు పరిష్కారం చేసుకోవాలని జడ్జి సూచించారు.

నేడు పరేడ్ గ్రౌండ్స్ పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు

హైదరాబాద్ సిటీ, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): మాలల సింహగర్జన సభ సందర్భంగా ఆదివారం సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు, మళ్లింపులు ఉంటాయని సిటీ ట్రాఫిక్ అడిషనల్ సీపీ విశ్వప్రసాద్ పేర్కొన్నారు. మధ్యాహ్నం 1 గంట నుంచి రాత్రి 8 గంటల వరకు పలు రహదారుల్లో దారి మళ్లింపులు ఉంటాయని, వాహనదారులు ప్రత్నామ్నాయ మార్గాల ద్వారా, పోలీసులు సూచించిన మళ్లింపుల ద్వారా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు.

ట్రాఫిక్ మళ్లింపులు ఉండే ప్రాంతాలు..

పంజాగుట్ట-గ్రీన్‌ల్యాండ్స్ నుంచి బేగంపేట, సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్ వైపు వెళ్లే దారిలో అత్యధిక ట్రాఫిక్ రద్దీ ఉండే అవకాశం ఉంటుంది. అలాగే టివోలీ ఎక్స్‌రోడ్ నుంచి ప్లాజా ఎక్స్‌రోడ్డు వరకు రోడ్డును క్లోజ్ చేస్తారు. చిలకలగూడ ఎక్స్‌రోడ్డు, ఆలుగడ్డ బావి ఎక్స్‌రోడ్డు, సంగీత్ ఎక్స్‌రోడ్డు, వైఎంసీఏ ఎక్స్‌రోడ్డు, ప్యాట్నీ ఎక్స్‌రోడ్డు, ఎస్‌బీహెచ్ ఎక్స్‌రోడ్డు, ప్లాజా, సీటీవో జంక్షన్, బ్రూక్ బాండ్ జంక్షన్, టివోలి జంక్షన్, స్వీకార్ ఉపాకార్ జంక్షన్, సికింద్రాబాద్ క్లబ్, త్రిముల్ఘెరీ ఎక్స్‌రోడ్డు, తాడ్‌బండ్ ఎక్స్‌రోడ్డు, సెంటర్ పాయింట్, డైమండ్ పాయింట్, బోయిన్‌పల్లి ఎక్స్‌రోడ్డు, రసూల్‌పురా బేగంపేట, ప్యారడైజ్ ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని అడిషనల్ సీపీ తెలిపారు.

ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా నియామకాలు చేయాలి

హైదరాబాద్ సిటీ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు లోబడి అన్ని శాఖల అధికారులు నియామకాలు చేపట్టాలని జిల్లా రెవెన్యూ అధికారి ఈ .వెంకటాచారి సూచించారు. శనివారం కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. వివిధ శాఖలలో టీజీపీఎస్సీ, గ్రూప్-4 ద్వారా నూతనంగా జిల్లాలో ఎంపికైన అభ్యర్థుల నియామకాలపై శాఖల వారీగా సమీక్షించారు. జిల్లాలో వివిధశాఖలలో గల 1059 జూనియర్ అసిస్టెంట్, ఇతర పోస్టులకు అభ్యర్థులు వివిధ పోస్టులకు ఎంపికయ్యారని, వారికి డిసెంబరు 4న సీఎం చేతులమీదుగా పెద్దపల్లి జిల్లాలో ఉద్యోగ నియామక పత్రాలు అందచేస్తామన్నారు. ఉద్యోగ నియామక పత్రాల సిద్ధంతో పాటు అభ్యర్థులకు ముందస్తు సమాచారం అందించాలన్నారు.

హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో అధికారుల తనిఖీలు

- నిబంధనలు పాటించని వారికి నోటీసులు

హైదరాబాద్ సిటీ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ ఫుడ్‌సేఫ్టీ అధికారులు శనివారం హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లతో పాటు బేకరీల్లో నాణ్యత ప్రమాణాలు, పరిశుభ్రతపై తనిఖీలు నిర్వహించారు. చాదర్‌ఘాట్, మలక్‌పేట, గాంధీనగర్ ప్రాంతాల్లో హోటళ్లు, బేకరీ, ఫాస్ట్‌సెంటర్లలో నిబంధనలు పాటించని వారికి నోటీసులు జారీచేశారు. చాదర్‌ఘాట్‌లో సవేరా హోటల్‌లో అపరిశుభ్రమైన ఫ్లోరింగ్, మలక్‌పేటలో కోహిర్స్ అల్లం వెల్లుల్లి యూనిట్‌లో లేబుల్ లేని ప్యాకెట్లు గుర్తించారు. సలీంనగర్‌లో ఓ బేకరిలో కేకులపై వాడే పేస్ట్రీల తయారీ తేదీలు, వినియోగ తేదీలను ప్రదర్శించాలని నిర్వాహకులను ఆదేశించారు. చిక్కడపల్లి ప్రజ్ఞాభవన్ హాస్టల్‌లో అపరిశుభ్రంగా ఉన్న భోజన ప్రాంతం, అశోక్‌నగర్‌లో స్పైసీ నూడిల్ హౌస్, గాంధీనగర్‌లో మసాలాల్లో రంగులు, మహదేవ్ ఫుడ్‌కోర్టులో గడువు ముగిసిన మసాలాలు, సింథటిక్ రంగులు గుర్తించిన అధికారులు వారికి నోటీసులు జారీచేశారు. నిర్వాహకులు విధిగా నిబంధనలు పాటించాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ఎస్సీ వర్గీకరణకు అనుకూల చర్యలపై హర్షం

హైదరాబాద్ సిటీ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణ అమలుకు ప్రభుత్వం సానుకూల చర్యలు తీసుకోవడంపై మాదిగ, ఎస్సీ ఉపకులాల సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. వర్గీకరణ తీర్పును స్వాగతించిన సీఎం రేవంత్‌రెడ్డికి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకు ఆయా సంఘాలన్నీ కృతజ్ఞతలు తెలిపాయి. ఫైనాన్స్ కమిషన్ చైర్మన్, సర్వీస్ కమిషన్ మెంబర్, ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్, రెండు వైస్ చాన్స్‌లర్ పదవులు, విద్యా కమిషన్ సలహామండలి సభ్యులుగా తమ కులాల వారికి అవకాశం కల్పించడం పట్ల కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక కార్యదర్శి కృపాకర్ మాదిగ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వర్గీకరణకు వ్యతిరేకంగా పనిచేస్తున్న అసాంఘిక శక్తులను కట్టడి చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

అడ్డగుట్ట, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని మారేడుపల్లి తహసీల్దార్ కార్యాలయ రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ మోహన్ అన్నారు. శనివారం తుకారాంగేట్ గడ్డమీదిబస్తీలోని కమ్యూనిటీహాల్‌లో ఏర్పాటు చేసిన " పౌర హక్కుల అవగాహన " సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని, పౌరహక్కుల గురించి తెలు సుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కుల వివక్షకు వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జిల్లా కలెక్టర్, మారేడుపల్లి తహసీల్దార్ భీమయ్యగౌడ్‌ల ఆదేశాల మేరకు అడ్డగుట్ట డివిజన్‌లో స్వచ్ఛంద సంస్థలు, యూనియన్ సంఘాలు, ఇతర సంఘాలతో పౌర హక్కుల అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. ఏ సమస్య వచ్చిన మారేడుపల్లి రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. డాక్టర్ అంబేడ్కర్ యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కేఎస్ సుధాకర్, అడ్డగుట్ట మహిళా సంఘం నాయకురాలు రమాదేవి, ఉమాశంకర్, వినోద్, శ్రీహరి, కవిత, వసంత, రమాదేవి పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న రెవెన్యూ సీనియర్ ఇన్‌స్పెక్టర్ మోహన్‌తో మహిళా సంఘాల ప్రతినిధులు

దివ్యాంగులకు వీల్‌చైర్లు పంపిణీ

పద్మారావునగర్, నవంబరు 30,(ఆంధ్రజ్యోతి): లెర్నింగ్ స్పేస్ ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని సంస్థ మేనేజర్ శ్రీనివాస్ అన్నారు. బన్సీలాల్‌పేట్‌లో శనివారం ఫౌండేషన్ సీఈఓ కౌముది నాగరాజు సహకారంతో ఐదుగురు దివ్యాంగులకు వీల్‌చెర్లను అందజేశారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ, స్థానిక చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సభ్యులు ఎలకొండ శ్రీనివాస్ ముదిరాజ్, అరుణ, రాజేందర్, పద్మ, లావణ్యల సహకారంతో వీల్‌చైర్లు అందజేశామని, మిగిలిన వారికి కూడా అందజేస్తామని తెలిపారు.

పర్యావరణ పరిరక్షణ.. ప్రజా చైతన్యమే లక్ష్యం

- ప్లాస్టిక్‌పై పోరాటం
- మొక్కల పెంపకంపై ప్రజలకు అవగాహన కల్పించడం
- మట్టి వినాయక విగ్రహాల పంపిణీ
- రక్తదాన శిబిరాల ఏర్పాటు
- సమాజసేవలో తరిస్తున్న మక్తాల ఫౌండేషన్ జలంధర్ గౌడ్

రాంగోపాల్‌పేట్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): పక్కవారి గురించి ఆలోచించే తీరిక, సమయం ఎవ్వరికీ ఉండని ప్రస్తుత పోటీ ప్రపంచంలో కూడా ఓ వ్యక్తి పర్యావరణ పరిరక్షణ, సమాజ సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాడు. ప్లాస్టిక్‌పై పోరాటంతో పాటు మొక్కల పెంపకం, ఓటు హక్కు వంటి పలు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాడు. ఇతని పేరు మక్తాల జలంధర్ గౌడ్.. ప్రింటింగ్ రంగంలో డిజైనర్ అయిన ఈయన ప్రజాసేవలో తరిస్తూ అందరి మన్ననలు పొందుతున్నాడు.



హరితహారం కార్యక్రమంలో మొక్కలు నాటుతూ (ఫైల్)

అవార్డులు..

మక్తాల జలంధర్ గౌడ్ చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి పలు స్వచ్ఛంద సంస్థలు అవార్డులతో సత్కరించాయి. 2019లో పర్యావరణ పరిరక్షణకు గాను ఏపీజే అబ్దుల్ కలాం మెమోరియల్ అవార్డ్, 2021లో స్వచ్ఛ సర్వేక్షన్‌లో కృషికి గాను స్వచ్ఛవారియర్, 2022లో ఆల్ ది బెస్ట్ ఆర్ట్ అకాడమీ సేవారత్న అవార్డు, రక్తదాన శిబిరాలను నిర్వహించినందుకు రెడ్ క్రాస్, సెంట్రల్ బ్లడ్ బ్యాంక్ ఆఫ్ తెలంగాణ ప్రభుత్వ ప్రశంసాపత్రాలను అందజేశారు.

మక్తాల ఫౌండేషన్‌ను స్థాపించి..

తన భావజాలం గల సుమారు 50 మంది తోడు రావడంతో జలంధర్ గౌడ్ మక్తాల ఫౌండేషన్ పేరిట ఓ సంస్థను స్థాపించి వివిధ రకాల సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. ప్రింటింగ్ రంగం ద్వారా తనకు వచ్చే ఆదాయంలో దాదాపు పావు వంతు ఆదాయాన్ని సమాజ సేవకే ఖర్చు చేస్తున్నారు.

ద్విచక్రవాహనంపై తిరుగుతూ..

ప్రధానంగా మొక్కలు పెంచాలని, వాటి వల్ల కలిగే ప్రయోజనాలను ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పిస్తుంటారు. తన ద్విచక్ర వాహనంపై మొక్క ను, జాతీయ భావాన్ని పెంపొందించే విధంగా సూక్తులతో ప్రచారం కల్పి స్తుంటాడు. ట్రాఫిక్ కూడళ్లలో సిగ్నల్ పడిందంటే ఆయన మైక్ ద్వారా ప్రచారాన్ని నిర్వహిస్తుంటారు.



కరోనా మహమ్మారిపై అవగాహన కల్పిస్తూ (ఫైల్)

ప్రకృతిపై ప్రేమతో..

ప్రకృతిపై ప్రేమతో, గ్లోబల్ వార్మింగ్ వల్ల వాతావరణలో వస్తున్న అధిక మార్పులు, అనర్థాలపై వీలైనప్పుడల్లా ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు మొక్కల పంపిణీ చేస్తున్నారు. పర్యావరణ దినోత్సవం, ఎర్త్ అవర్ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు.

వినాయక చవితి వచ్చిందంటే..

వినాయక చవితి వచ్చిందంటే 'పీఓపీ వినాయకులు వద్దు.. మట్టి వినాయకులు ముద్దు' అంటూ ప్రచారం చేయడంతో పాటు మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తుంటారు.

జాతీయ పండుగల సమయంలో..

జాతీయ పండుగలు వచ్చాయంటే జలంధర్ గౌడ్‌కు పండగే. విద్యార్థుల్లో జాతీయ స్ఫూర్తిని పెంపొందించేలా వారితో కలిసి భారీ జాతీయ పతాకంతో వాడవాడలా ప్రదర్శనలు నిర్వహిస్తూ తనలోని దేశభక్తిని చాటుతారు. ఇప్పటి వరకు సికింద్రాబాద్, నాచారం, మేడిపల్లి, ఓల్డ్ బోయినపల్లి, యాదగిరిగుట్ట, వేములవాడ, మెదక్, తదితర ప్రాంతాల్లో ఈ ర్యాలీలు నిర్వహించారు.

కరోనా సమయంలో..

ప్రపంచ వ్యాప్తంగా కరోనా మహమ్మారి విజృంభిస్తున్న సమయంలో భారత్‌లో అది ఇంకా ప్రవేశించక ముందే ఆ మహమ్మారి రాబోతున్నదని, దాని బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, కరోనా వస్తే పాటించాల్సిన నియమాలపైన జలంధర్ గౌడ్ ప్రజలకు అవగాహన కల్పించారు.

హోలీ సమయంలో..

హోలీ పండుగలో కెమికల్ రంగులను వాడవద్దని, సహజ రంగులను వాడాలని స్కూళ్లకు వెళ్లి విద్యార్థులకు అవగాహన కల్పిస్తారు. కెమికల్ రంగుల వల్ల వచ్చే అనర్థాలను తెలియజేసి, సహజ రంగుల తయారీ విధానాన్ని విద్యార్థులకు నేర్పిస్తారు.

ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తూ..

అవి కార్పొరేటర్ ఎన్నికలైనా, శాసనసభ, పార్లమెంట్ ఎన్నికలైనా ఓటర్లు తప్పక ఓటు వేసి తమ రాజ్యాంగ హక్కు అయిన ఓటు హక్కును వినియోగించుకోవాలని వీధుల్లో, కాలనీలలో, బస్తీలలో కరపత్రాలను పంపిణీచేస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తుంటారు.

రక్తదానం, వైద్య శిబిరాలు..

తనకు భుక్తిని చూపే ప్రింటింగ్ రంగంలో ప్రింటింగ్ యంత్ర ఆవిష్కర్త జోహన్నస్ గూటెన్ బర్గ్ జయంతి సందర్భంగా ప్రతి యేటా ఫిబ్రవరి 24న పింటర్స్ డేను నిర్వహించి రక్తదాన, ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తుంటారు.



మక్తాల ఫౌండేషన్ ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో రక్తదానం చేస్తున్న డీఐజీ సుమతి (ఫైల్)

రేపటి నుంచి అమ్మవార్ల విగ్రహ పునఃప్రతిష్ఠ వేడుకలు

సికింద్రాబాద్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): న్యూబోయినపల్లి చిన్నతోకట్ట లోని గండి మైసమ్మ, రేణుక, ఎల్లమ్మ అమ్మవార్ల విగ్రహ పునః ప్రతిష్ఠ వేడుకలను డిసెంబరు 2వ తేదీ నుంచి మూడు రోజుల పాటు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని సికింద్రాబాద్ కంటోన్మెంట్ పాలక మండలి మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ చెప్పారు. పూజ కార్యక్రమాలు, విగ్రహ ప్రతిష్ఠ ఏర్పాట్లపై శనివారం ఆలయ కమిటీ ప్రతినిధులతో కలిసి సమీక్షించారు. విగ్రహ పునః ప్రతిష్ఠ వేడుకలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు.

ఫ్యాన్సీ నంబర్ ఉన్న కరెన్సీ నోట్లు కొంటామని..
రూ.3.17 లక్షలు కాజేసిన సైబర్ నేరగాళ్లు

హైదరాబాద్ సిటీ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): కరెన్సీ నోట్లపై ఫ్యాన్సీ సీరియల్ నెంబర్ ఉంటే అధిక మొత్తాలు చెల్లించి కొనుగోలు చేస్తామని నమ్మించిన సైబర్ నేరగాళ్లు పలు చార్జీల పేరుతో రూ.3.17 లక్షలు వసూలు చేశారు. సికింద్రాబాద్ ప్రాంతానికి చెందిన ప్రైవేటు ఉద్యోగి (35) ఓ వీడియోలో ఫ్యాన్సీ నంబర్ ఉన్న రూ. 500, రూ. 200 నోట్లు ఉంటే సంప్రదించాలని, వాటిని పెద్ద మొత్తం చెల్లించి కొనుగోలు చేస్తానని ప్రచారం చేసుకున్న వీడియోను చూశాడు. తనవద్ద ఫ్యాన్సీ నెంబర్లు ఉన్న నోట్లు ఉండటంతో వీడియోలో ఉన్న నెంబర్‌ను సంప్రదించాడు. అతడి వద్ద ఉన్న నోట్లను చూపగా పెద్ద మొత్తంలో డబ్బు చెల్లించి కొనుగోలు చేస్తానని సైబర్ నేరగాడు హామీ ఇచ్చాడు. వివరాల కోసం అంటూ ఆధార్, ఇతర వివరాలతో పాటు ఫోన్‌పే స్కానర్‌ను పంపాలని కోరాడు. నోట్లను కొనుగోలు చేస్తానని నమ్మించిన సైబర్ నేరగాడు పలు చార్జీల పేరుతో రూ.3,17,772 వసూలు చేశాడు, డబ్బు పోగొట్టుకున్న బాధితుడు మోసపోయానని గ్రహించి సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

రైల్వే కార్మికుల సంక్షేమమే మజ్దూర్ యూనియన్ లక్ష్యం

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : రైల్వే కార్మికుల సంక్షేమం కోసం అనుక్షణం మజ్దూర్ యూనియన్ పని చేస్తుందని సీ అండ్ డబ్ల్యూ మెకానికల్ బ్రాంచ్ అధ్యక్షుడు రామోహన్ అన్నారు. త్వరలో జరిగే యూనియన్ గుర్తింపు ఎన్నికల ప్రచారంలో భాగంగా దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ నుంచి శనివారం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లోని రైల్వే వాషింగ్ ఏరియా వరకూ బైక్ ర్యాలీ నిర్వహించారు. జెండా గుర్తుకే ఓటు వేయాలని వాషింగ్ యార్డులో విధి నిర్వహణలో ఉన్న కార్మికులను, ఉద్యోగులను అభ్యర్థించారు. ఈ సందర్భంగా రామోహన్ మాట్లాడుతూ, డిసెంబరు 4,5,6 తేదీల్లో జరగనున్న యూనియన్ ఎన్నికల్లో భాగంగా మజ్దూర్ యూనియన్ నిర్వహిస్తున్న ప్రచారానికి కార్మికుల మంచి ఆదరణ లభిస్తోందన్నారు బైకు ర్యాలీలో సంఘం కోశాధికారి ఖలీల్ రెహ్మాన్, శ్యామ్, అర్జున్, సునీల్, రాజేష్, ప్రవీణ్, సరిత, ప్రవీణ్, యూత్ కన్వీనర్లు శాన్వాస్, సాయి కుమార్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.



సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ వద్ద బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న మజ్దూర్ యూనియన్ నాయకులు



ఓయూ రిజిస్ట్రార్‌కు శుభాకాంక్షలు

ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన జి. నరేష్ రెడ్డిని శనివారం ఆయన కార్యాలయంలో ఓయూ వాకర్స్ అసోసియేషన్ స భ్యులు, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు.పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.-(తార్నాక, ఆంధ్రజ్యోతి)



వనభోజన వేడుకల్లో డ్యాన్స్ చేస్తున్న సిబ్బంది

కంటోన్మెంట్ డిపోలో వనభోజన వేడుకలు

మారేడుపల్లి, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : కంటోన్మెట్ ఆర్టీసీ డిపోలో శుక్ర, శనివారాల్లో వనభోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రూప్ డ్యాన్సులు, పాటలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు, క్యారమ్స్ పోటీలు నిర్వహించారు. కంటోన్మెంట్ డిపోలో పని చేస్తున్న దాదాపు 750 మంది ఉద్యోగులు కుటుంబ సమేతంగా వనభోజన కార్యక్రమంలో పాల్గొని సందడి చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సికింద్రాబాద్ ఆర్ఎం రాజశేఖర్, డీఎం సుధాకర్ రావు పాల్గొని ఆటల పోటీల్లో ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు భీమ్‌రెడ్డి, శ్రీపతి కృష్ణ, బాల్‌రాజ్, వెల్ఫేర్ మెంబర్స్‌నాగరాజు, దయాకర్ రెడ్డి పాల్గొన్నారు.



సీఎంఆర్ఎఫ్ మంజూరు పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

పేదల వైద్యానికి అండగా ఉంటా

మారేడుపల్లి, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): పేదలకు వైద్య సేవల విషయంలో అన్ని విధాలా అండగా ఉంటానని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం వెస్ట్ మారేడుపల్లిలోని తన కార్యాలయంలో బన్సీలాల్‌పేట్‌కు చెందిన ఆసియాబేగం వైద్యం కోసం సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన రూ. 2 లక్షల ఆర్థిక సహాయం ఎల్ఓసీని ఆమె భర్తకు ఎమ్మెల్యే అందజేశారు.



నూతన కానిస్టేబుళ్లలో మాట్లాడుతున్న ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్

క్రమశిక్షణతో నడుచుకోవాలి

రెజిమెంటల్‌బజార్,నవంబర్ 30 (ఆంధ్రజ్యోతి): విధి నిర్వాహణలో అంకితభావం, క్రమశిక్షణతో పోలీస్ శాఖ కీర్తిని మరింత పెంపొందించేలా నడుచుకోవాలని మార్కెట్ ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్ అన్నారు. శనివారం మార్కెట్ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్ శిక్షణ పూర్తి చేసుకున్న భార్గవ సాయి, రవిచందర్, వినయ్‌కిరణ్, భార్గవి విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్ కొత్తగా పోలీస్ శాఖలో చేరుతున్న కానిస్టేబుళ్లను అభినందించి పలు సూచనలు ఇచ్చారు.



తార్నాక కమ్మ సంఘం ఆత్మీయ సమ్మేళనంలో నృత్యం చేస్తున్న విద్యార్థినులు

మానవ సంబంధాల పునరుద్ధరణకు ఆత్మీయ సమ్మేళనాలు దోహదం

- మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు , ఎమ్మెల్యే గాంధీ

తార్నాక, నవంబర్ 30 (ఆంధ్రజ్యోతి): తార్నాక కమ్మవారి సేవా సంఘం ఆధ్వర్యంలో కార్తీక మాస వనభోజన ఆత్మీయ సమ్మేళన మహోత్సవం శనివారం తార్నాకలోని మర్రి చెన్నారెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆట పాటలు, సాంస్కృతిక నృత్యాలతో సందడి చేశారు. కార్యక్రమానికి మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావుతో పాటు, ఎమ్మెల్యే ఆరికపూడి గాంధీ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నేటి టెక్నాలజీ యుగంలో అంతరించిపోతున్న మానవ సంబంధాలను పునరుద్ధరించడానికి ఇటువంటి ఆత్మీయ సమ్మేళనాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. అదే విధంగా కమ్మ సామాజిక వర్గం వారంతా ఐక్యమత్యంగా ఏకతాటి పైకి వచ్చి తమ సామాజికవర్గ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీటీడీ బోర్డు పాలకమండలి సభ్యులు నన్నూరి నర్సిరెడ్డి, ప్రముఖ సంఘ సేవకులు గూడూరు సత్యనారాయణ, భారతీయం సత్యవాణి, కిలారు దిలీప్, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జెట్టి కుసుమ్ కుమార్, తార్నాక కమ్మవారి సేవా సంఘం అధ్యక్షుడు వల్లభనేని వీరభద్రయ్య, ఉపాధ్యక్షురాలు నాగమల్లేశ్వరి, ప్రధాన కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అణగదొక్కే దుర్మార్గులకు తలవంచం

- వనభోజనాల కార్యక్రమంలో కమ్మ నేతలు

బేగంపేట, నవంబరు 30 (ఆంధ్ర జ్యోతి): కష్టాన్ని నమ్ముకుని అభివృద్ధి పథంలో నడుస్తూ తమతో పాటు మరికొందరికి జీవనోపాదిని చూపించే గొప్ప మనస్తత్వం కమ్మవారి సొంతమని మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూన, అమీర్‌పేట కార్పొరేటర్ కెతినేని సరళ, బీజేపీ నాయకురాలు పద్మ వీరపనేని అన్నారు. ఎక్కడ నీరు ఉందో, ఎక్కడ భూమి ఉందో అక్కడ వాలిపోయి తమ శ్రమతో ఆ ప్రాంతాన్ని సారవంతం చేస్తూ అందరిలో చైతన్యం నింపిన ఘనత కమ్మవారిదన్నారు. శనివారం ఎస్ఆర్‌నగర్ కమ్మ సేవా సమితి ప్రతినిధులు సూరినేని మోహన్ నాయడు, యలమంచి రాజారావు, మొక్కపాటి రాఘవ, మురళి, అనిల్ ఆధ్వర్యంలో మోడల్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో కమ్మవారి కార్తీ వనభోజనాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు మాట్లాడుతూ.. కమ్మ కులంలో మహిళలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తారని, ఆస్తిలోనూ సమాన వాటా ఇస్తారన్నారు. ఆడపిల్లలను ఎంతో అపురూపంగా చూసుకునేవారు కమ్మవారన్నారు. మాజీ సీఎం ఎన్టీఆర్ ఆడపిల్లలకు సమాన ఆస్తి హక్కు కల్పించి ఆడవారిపై ఉన్న గౌరవాన్ని చాటారన్నారు. కమ్మవారు ఐక్యంగా ఉంటూ ఎలాంటి పరిస్థితుల్లోనైనా తమను అణగదొక్కే దుర్మార్గులకు తలవంచకుండా సత్తా చాటుతున్నామని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో నాదెండ్ల బ్రహ్మం, నువ్వుల వినోద్, రాజేంద్ర పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ప్రసూన.. చిత్రంలో కార్పొరేటర్ సరళ, పద్మ

దీక్షా దివస్ పేరిట బీఆర్ఎస్ డ్రామా

- కాంగ్రెస్ నేత కట్టెల శ్రీనివాస్

రాంగోపాల్‌పేట్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): దీక్షా దివస్ పేరిట బీఆర్ఎస్ పార్టీ ఓ డ్రామా ఆడుతోందని, ఆ పార్టీ అధికారంలో ఉన్న గత పదేళ్లలో ఏనాడు ఇలాంటి కార్యక్రమం నిర్వహించని ఆ పార్టీ నాయకులు ఇప్పుడు నిర్వహించడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కట్టెల శ్రీనివాస్ అన్నారు. శనివారం పీజీ రోడ్డులోని తన నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రతి పక్షంలోకి రాగానే బీఆర్ఎస్ పార్టీ ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమం చేయ డం హాస్యాస్పదంగా ఉందన్నారు. 2009 నవంబర్ 20న కేసీఆర్ దీక్ష చేపట్టినప్పుడు తెలంగాణ ప్రజలు రాష్ట్ర సాధనే లక్ష్యంగా అనేక మంది పోరాటం చేశారన్నా రు. 1500 మంది విద్యార్థులు, ఉద్యమకారులు తెలంగాణ రాష్ట్రం కోసం ఆత్మబలిదానం చేస్తే వాళ్ల కుటుంబాల గురించి ఏనాడైనా పట్టించుకున్నారా, ఆర్థిక సహాయం చేశారా అని కట్టెల శ్రీనివాస్ ప్రశ్నించారు.

హోలీ ఫ్యామిలీ చర్చిలో కాయర్ ఫెస్టివల్ ప్రారంభం

తిరుమలగిరి, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): రాబోయే క్రిస్మస్‌ను పురస్కరించుకొని ప్రతి సంవత్సరం హోలీ ఫ్యామిలీ చర్చిలో కాయర్ ఫెస్టివల్ జరుపుకోవడం అభినందనీయమని తిరుమలగిరి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు అన్నారు. శనివారం హోలీ ఫ్యామిలీ చర్చిలో 35వ కాయర్ ఫెస్టివల్‌ను ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. పోటీలలో కొన్ని పాఠశాలలతో పాటు కళాశాలల టీంలు పాల్గొన్నాయి. కాగా, ఆదివారం నిర్వహించే పోటీల్లో నగరంలోని పలు చర్చిలకు చెందిన పాటల బృందాలు పాల్గొననున్నాయని కాయర్ ఫెస్టివల్ కోఆర్డినేటర్ మైఖేల్ అబ్రహం తెలిపారు. సాయంత్రం 6 గంటలకు పోటీల్లో విజయం సాధించిన బృందానికి బహుమతులు ప్రదానం చేస్తామన్నారు. కార్యక్రమంలో సబ్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ప్యారసాని రామ్ కుమార్, ఫాదర్ జోసఫ్, సేయింట్ జోసఫ్ హైస్కూల్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మారెడ్డి పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేసి పాటల పోటీలను ప్రారంభిస్తున్న ఇన్‌స్పెక్టర్ నాగరాజు